ఖిలావరంగల్: కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజె వేణుగోపాల్

వరంగల్: క్యాంపు కార్యాలయంలో హోలీ సంబురాల్లో పాల్గొన్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అధికారులు

నర్సంపేట: హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులు

కరీమాబాద్: హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

హోలీ.. రంగుల కేళీ

- అంబరాన్నంటిన సంబురాలు
- కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు
- రంగులు చల్లుకున్న అన్ని వర్గాల ప్రజలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా శుక్రవారం హోలీ వేడుకలు అంబరాన్నం టాయి. ఈ సందర్భంగా చిన్నాపెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకొని ఆనందంగా గడిపారు. ఇందులో భాగంగా వరంగల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, టీఎన్జీవోస్ సంఘాల ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈవీ శ్రీనివాస్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఏవో అనురాధ, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, డీపీఆర్వో అయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ జగన్మోహన్‌రావు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షుడు హేమానాయక్ తదితరులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహజసిద్ధ రంగులతో హోలీ జరుపుకున్న ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. అలాగే, శివనగర్‌లోని పోపా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఖిలావరంగల్ విలీన గ్రామాల్లో సంబురాలు మిన్నంటాయి. వరంగల్ మహా నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ఉద్యోగులతో కలిసి హోలీ వేడుకలు జరుపుకున్నారు. నర్సంపేట పట్టణంతోపాటు మండలవ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే, ఖానాపురంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో సిబ్బంది హోలీ వేడుకలు జరుపుకున్నారు. గీసుగొండ మండలంతోపాటు గ్రేటర్ వరంగల్ 15, 16వ డివిజన్ల పరిధిలో సంబురాలు అంబరాన్నంటాయి. అంతే కాకుండా నెక్కొండ, నల్లబెల్లి, రాయపర్తి మండలంలో సందడి నెలకొంది. వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతం, 27, 28 డివిజన్లు, కాశీబుగ్గ, ఎనుమాముల, లేబర్‌కాలనీ, ఓసిటీ, కాశీబుగ్గ సొసైటీ కాలనీ, పైడిపల్లి, ఆరెపల్లి, కొత్తపేట, వరంగల్ 25వ డివిజన్‌లో వేడుకలు జరిగాయి. అలాగే, వర్ధన్నపేట, సంగెం మండలాల వ్యాప్తంగా హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి.

నల్లబెల్లి: రుద్రగూడెంలో..

ఖానాపురంలో యువకుల కేరింతలు..

కాశీబుగ్గ: ఓసిటీలో హోలీ సంబురాలు

నెక్కొండలో రంగులు చల్లుకుంటున్న ప్రజలు

రాయపర్తి: పానీష్‌తండాలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు, గిర్మాజీపేట: హోలీ సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ సారయ్య దంపతులు, వర్ధన్నపేట: కడారిగూడెం చెరువు వద్ద హోలీ ఆడుతున్న మత్స్యకారులు, సంగెంలో రంగులు చల్లుకుంటున్న యువకులు

అర్ధంతరంగా నిలిచిన సఖీ సెంటర్ నిర్మాణం

నిధుల మంజూరు కోసం ఎదురుచూపు

పోచమ్మమైదాన్, మార్చి 14: వరంగల్‌లో మహిళలు, బాలికల రక్షణ, కౌన్సెలింగ్ కోసం ఏర్పాటు చేసిన సఖీ సెంటర్‌కు పక్కా భవనం కోసం వరంగల్ ఆటోనగర్‌లో నిర్మాణం చేపట్టారు. అయితే, పక్కనే నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ భవనానికి చేరుకునేందుకు వీలుగా అప్పటి అధికారులు సఖీ సెంటర్ భవనం నుంచి వంద ఫీట్ల రోడ్డు నిర్మాణానికి ప్లాన్ చేశారు. సంబంధిత అధికారులు సుముఖంగా లేకపోవడంతో సఖీ సెంటర్ నిర్మాణ పనులకు ఆటంకం కలిగింది. దీంతో పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. కలెక్టర్ సత్యశారద అకస్మికంగా సందర్శించి, సఖీ సెంటర్‌ను యథావిధిగా ఉంచి, దవాఖానకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం కోసం ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారుల్లో కదలిక వచ్చింది. అయితే, తగిన నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు చేయడానికి ముందుకు రావడం లేదని తెలుస్తున్నది. పెండింగ్‌లో ఉన్న రూ. 18 లక్షలతో పాటు మరో రూ. 12 లక్షలు అదనంగా నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపారు. ఉన్నతాధికారులు రూ. 30 లక్షలు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని పలువురు కోరుతున్నారు.

నిర్మాణంలో ఉన్న సఖీ సెంటర్ భవనం

బీకేతండాలో ఉద్రిక్తత

వర్ధన్నపేట, మార్చి 14: మండలంలోని భవానికుంట తండాలో ఇరువర్గాల మధ్య ఘర్షన జరిగింది. తండాకు చెందన ఇద్దరు యువకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో తండాకు చెందిన వారు రెండు వర్గాలుగా చీలిపోయి ఘర్షణకు దిగారు. ఇందులో ఓ యువకుడికి గాయాలు కావడంతో వర్ధన్నపేట ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పి బయటకు పంపించి దర్యాప్తు చేపట్టారు.

ఇరువర్గాలను బయటకు పంపిస్తున్న పోలీసులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం
★ హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్ర: సెల్: 9348199922.
NTW-332339

WANTED TEACHERS
★ WANTED TEACHERS For High School Section with B. Ed., & For Primary Section with Graduation. Send your Resume Whatsapp:9949033066/9989429744.
NTW-482

PLOT FOR SALE

★ జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.
NT-330714

PLOT FOR SALE
★ హైదరాబాద్‌లో నూతన నగరం ఫ్యూచర్ సిటీ శ్రీశైలం హైవే మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్స్ కలవు. 100 చ.గజాలు 6 లక్షలు మాత్రమే... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 100% రిటర్న్స్... EMI కలదు. Cont: 8008091512.
NT-330716

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న ఏసీపీ

24 గంటల్లో దొంగ పట్టివేత

చెన్నారావుపేట, మార్చి 13: దొంగతనం జరిగిన 24 గంటల్లో దొంగను పట్టుకున్న కానిస్టేబుల్ విజయ్‌కుమార్‌ను నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ శుక్రవారం అభినందించారు. మండలంలోని టీక్యాతండా శివారు ఇందియాతండాకు చెందిన బోడ బుజ్జి బుధవారం హనుమకొండలోని తన కూతురు ఇంటికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోని 200 గ్రాముల వెండి, 5 గ్రాముల బంగారం, రూ. 70 వేల నగదును అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేశ్‌రెడ్డి దర్యాప్తు చేపట్టారు. కానిస్టేబుల్ విజయ్ గురువారం నిందితుడిని పట్టుకొని ఎస్సైకి అప్పగించారు. ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్‌ను ఏసీపీ అభినందించారు.

ప్రమాణం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

ఐసీఏఐ కార్యవర్గ ప్రమాణస్వీకారం

వరంగల్‌చౌరస్తా, మార్చి 14: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) వరంగల్ బ్రాంచ్ చైర్మన్‌గా సీఏ సత్యనారాయణ పూజారి శుక్రవారం హంటర్‌రోడ్డులోని ఐసీఏఐ కార్యాలయంలో ఐసీఏఐ వైస్ ప్రెసిడెంట్ సీఏ ప్రసన్నకుమార్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే, వైస్ చైర్మన్ సీఏ మాదారపు సుజిత్, కార్యదర్శిగా సీఏ వినీల్‌రావు, కోశాధికారిగా సీఏ జి.నిఖిత, స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్‌గా సీఏ బాల్నె భగవాన్ తోపాటు కార్యవర్గ సభ్యుడిగా సీఏ హెచ్.భరత్‌రాజ్ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో సభ్యులు దేవా సహాయం, శ్రవణ్‌కుమార్, త్రిపురనేని గోపీచంద్, తోట కరుణాకర్, చంచల అగర్వాల్, రాఘు వరెడ్డి, రాజు కోయల, మనుకుమార్, శ్రీపాల్‌రెడ్డి, గంగాధర్ రాజు, రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులను మందలించారని..

సోషల్ మీడియాలో వైరల్

కరీమాబాద్, మార్చి 14: మామునూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో హోలీ వేడుకలు జరుపుకున్న విద్యార్థులను ఉపాధ్యాయులు మందలించారని శుక్రవారం ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. విద్యార్థులను బెదిరించారని ఆ వీడియోలో ఆరోపించారు. ఈ విషయమై ప్రిన్సిపాల్‌ను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు. విద్యార్థులను మందలించలేదని సిబ్బంది తెలపడం గమనార్హం.

వలకు చిక్కిన కొండ చిలువ

జాలర్లకు చిక్కిన కొండ చిలువ

రాయపర్తి, మార్చి 14: జాలర్ల వలకు కొండ చిలువ చిక్కింది. మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు చేపలు పట్టేందుకు శుక్రవారం ఊర చెరువు వద్దకు వెళ్లి వలలు విసిరారు. ఈ క్రమంలో కొండ చిలువ వలకు చిక్కడంతో బయటకు తీసి భయంతో చంపారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి

వెంకన్న(ఫైల్)

రాయపర్తి, మార్చి 14: చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన ఘటన మైలారంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామంలోని మారెమ్మ కుంట (తాళ్ల కుంట)లో చేపలు పట్టేందుకు గ్రామానికి చెందిన బాద వెంకన్న(38) గురువారం ఉదయం వెళ్లాడు. సాయంత్రం అయినా ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు రాత్రి కుంట వద్దకు వెళ్లి వెతికారు. ఈ క్రమంలో వెంకన్న నీటిలో శవమై కనిపించాడు. వెంటనే శవాన్ని బయటకు తీసి ఇంటికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కెనాల్‌లో జారిపడి వృద్ధురాలి మృతి

పర్వతగిరి: చౌటపల్లి హాట్యతండా శివారు ఎర్రగుంటతండాలో బాదావత్ నేజి(68) ఎస్సారెస్పీ కాల్వ సమీపంలో దుస్తులు ఉతకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాల్వలో జారిపడి మృతి చెందింది. నేజి గురువారం సాయంత్రం బట్టలు ఉతికేందుకు కెనాల్ వద్దకు వెళ్లింది. దుస్తులు ఉతికే క్రమంలో కాల్వలో జారీ పడి కొట్టుకుపోయింది. శుక్రవారం నెక్కొండ మండలంలోని బొల్లికొండతండా కెనాల్‌లో నేజి మృతదేహానికి కనుగొన్నారు. మృతురాలు కుమారుడు చంద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తాపీమేస్త్రీ మృతి

బాబు మృతదేహం

సంగెం, మార్చి 14: బొలేరో వాహనం బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో తాపీమేస్త్రి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీలోని ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం పాలేటిపాడు గ్రామానికి చెందిన కోయ బంగారు బాబు(34) మండల కేంద్రంలో ఉంటూ తాపీమేస్త్రీ పనులు చేస్తున్నాడు. శుక్రవారం బంగారు బాబు తోటి మేస్త్రీ పులగర శివ మణితో కలిసి పనుల కోసం బైక్‌పై తిమ్మాపురం గ్రామానికి వెళ్లి తిరిగి బైక్‌పై వస్తున్నాడు. మార్గమధ్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వరంగల్ నుంచి సంగెం మీదుగా నెక్కొండ వైపు అరటి గెలలు తీసుకొచ్చేందుకు వెళ్తున్న బొలోరో వాహనం అతివేగంగా ఎదురుగా బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బంగారు బాబుకు తీవ్ర గాయాలు కాగా, మణికంఠ కాలు, చేయి విరిగింది. వారిని అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో బంగారు బాబు మృతి చెందాడు. మణికంఠ చికిత్స పొందుతున్నాడు. మృతుడికి భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు.

గాడి తప్పుతున్న శాంతిభద్రతలు

- మితిమీరుతున్న ఆకతాయిల ఆగడాలు
- పోలీసులపైనే దాడులకు యత్నం
- సామాన్యులకు రక్షణ కరువు

కరీమాబాద్, మార్చి 14: మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు గాడి తప్పుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో గొడవలు నిత్య కృత్యంగా మారాయి. కాలనీల్లో ఆకతాయిలు గంజాయి, మద్యం తాగి రోడ్ల వెంట వచ్చిపోయే వారికి ఇబ్బందులకు గురి చేస్తుండడం షరా మామూలుగా మారిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. తాజాగా కొందరు యువకులు పోలీసులపై దాడికి యత్నించినట్లు సమాచారం. మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఇద్దరు సిబ్బంది ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా దారుల్లో అనుమానాస్పందంగా ఉన్న కొందరు యువకులను ప్రశ్నించారు. దీంతో మాటామాట పెరిగి యువకులు పోలీసులపై తిరగబడినట్లు సమాచారం. పోలీసులు వీడియో తీసేందుకు యత్నించగా అడ్డుకున్నట్లు తెలిసింది. దీంతో చేసేదేమీ లేక పోలీసులు అక్కడి నుంచి స్టేషన్‌కు వచ్చి అధికారులకు విషయం చెప్పినట్లు వినికిడి. మాకు ప్రజాప్రతినిధులు తెలుసు.. నాయకులు తెలుసు అంటూ పోలీసులకే యువకులు దమ్కీ ఇచ్చినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

తాగునీటి వృథాను అరికట్టరూ..

శివనగర్‌లో రోడ్డుపై ప్రవహిస్తున్న తాగునీరు

ఖిలావరంగల్, మార్చి 14: గ్రేటర్ వరంగల్ 34, 35 డివిజన్లలోని శివనగర్‌లో నిత్యం ఎక్కడో ఒకచోట తాగునీటి సమస్య తలెత్తుతున్నదని స్థానికులు చెబుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా పనులు చేపట్టడం వల్ల పైపులు పగిలి నీరంతా రోడ్డుపై ప్రవహిస్తున్నదని వాపోతున్నారు. అండర్ గ్రౌండ్ డక్ట్ డ్రైనేజీ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య సమన్వయం లోపించింది. దీంతో విచ్చలవిడిగా పనులు చేస్తుండడంతో తరచూ పైపులు పగిలిపోతున్నాయి. 35వ డివిజన్ ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలో పైపు పగిలి రెండు రోజులుగా తాగునీరు రోడ్డు పాలవుతున్నది. 34వ డివిజన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఎర్తింగ్ కోసం తవ్వడంతో పైపులు పగిలి తాగునీరు రోడ్డుపై పారుతున్నది. బల్దియా అధికారులు పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలి

పాలంబాటలో టెక్నికల్ డీఈ ఆనందం

రైతులకు సూచనలు చేస్తున్న డీఈ ఆనందం

నర్సంపేట, మార్చి 14: వ్యవసాయానికి అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని టెక్నికల్ డీఈ ఆనందం అన్నారు. మండలంలోని గుంటూరుపల్లిలో శుక్రవారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ ఆనందం, డీఈ తిరుపతి, నర్సంపేట రూరల్ ఏఈ ప్రభాకర్, సబ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నర్సంపేట రూరల్ సెక్షన్ సిబ్బంది పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని డీఈ సూచించారు. విద్యుత్ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. వ్యవసాయ మోటర్లకు నాణ్యమైన కెపాసిటర్లు బిగించుకోవాలని రైతులను కోరారు.

మగ్గం నేస్తున్న కార్మికులు

యారన్ పంపిణీలో జాప్యం

- ప్రైవేట్ వైపు మొగ్గు చూపుతున్న చేనేత సంఘాలు
- టెస్కో ద్వారా పంపిణీ చేయాలని కోరుతున్న ప్రతినిధులు

పోచమ్మమైదాన్, మార్చి 14: చేనేత సంఘాలకు అవసరమైన యారన్ (నూలు)ను నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌డీసీ) అధికారులు సకాలంలో పంపిణీ చేయడం లేదు. ఒకవైపు సంబంధిత అధికారులు ఎన్‌హెచ్‌డీసీ నుంచే యారన్ కొనుగోలు చేయాలని చెబుతుంటే.. మరోవైపు ఎన్‌హెచ్‌డీసీ అధికారులు పట్టించుకోవడం లేదని చేనేత సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు. యారన్ కావాలంటూ ఆర్డర్ ఇచ్చి అడ్వాన్స్ చెల్లిస్తున్నప్పటికీ యారన్ పంపిణీలో జాప్యం చేస్తున్నట్లు చెబుతున్నారు. నగదుపై కొనుగోలు చేస్తున్న యారన్‌ను సకాలంలో పంపిణీ చేయకపోవడంతో నేత సంఘాల్లో ఉత్పత్తులు నిలిచిపోతున్నారు. నేషనల్ హ్యాండ్లూమ్ తీరు వల్ల దాదాపు రెండు మూడు నెలల కాలం పడుతుండడంతో నేత కార్మికులకు చేతినిండా పని దొరకడం లేదు. దీంతో ఖరీదు చేసిన నూలు కోసం సంఘాలు నిత్యం ఎదురుచూడాల్సి వస్తున్నది. చేనేత జౌళిశాఖ అధికారులు మాత్రం ఎన్‌హెచ్‌డీసీ నుంచి కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం, టెస్కో ద్వారా ఖరీదు కూడా దీనికి ముడి పెట్టడంతో సంఘాలు దివాలా తీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పలు సంఘాల ప్రతినిధులు గత్యంతరం లేక యారన్ ఖరీదు కోసం ప్రైవేట్‌ను ఆశ్రయిస్తున్నారు. అక్కడ కొనుగోలు చేస్తున్న యారన్ నాణ్యత లేకున్నా, అరువుకు తీసుకోవడం వల్ల రేట్లు పెరుగుతున్నప్పటికీ ఖరీదు చేయకతప్పడం లేదంటూ వాపోతున్నారు. అలాగే, టెస్కో అధికారులు ఈ యారన్ ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోయినా ప్రైవేట్ యారన్‌ను కొనుగోలు చేయకతప్పడం లేదని పేర్కొంటున్నారు.

టెస్కో ద్వారా నూలు పంపిణీ చేయించాలని విజ్ఞప్తి

గతంలో ఆప్కో ద్వారా యారన్ పంపిణీ చేసేవారు. ఆప్కో ద్వారా కొనుగోళ్లు చేసిన ఉత్పత్తుల్లో 60 శాతం వరకు నూలు, 40 శాతం వరకు కార్మికుల వేతనాల కోసం నగదు చెల్లించేవారు. అలాగే, సంఘాల అభివృద్ధికి 20 శాతం సబ్సిడీ ఇచ్చేవారు. దీనివల్ల సంఘాల్లో ఉత్పత్తులు యథావిధిగా కొనసాగడం, కార్మికుల ఉపాధి పనులకు ఇబ్బంది ఉండేది కాదు. నేడు టెస్కో ద్వారా ఉత్పత్తులను సకాలంలో ఖరీదు చేయకపోవడంతో సంఘాలు చతికిల పడే పరిస్థితి ఉంది. వెంటనే యారన్‌ను సకాలంలో పంపిణీ చేయాలని పలు చేనేత సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

దీక్షలు ప్రారంభిస్తున్న ఎంఈఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఉదయ్

వర్గీకరణే మాదిగలకు నిజమైన పండుగ

వరంగల్, మార్చి 14: ఎస్సీ వర్గీకరణ అమలు జరిగిన రోజే మాదిగలకు నిజమైన రంగుల పండుగ అని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి పల్లె ఉదయ్ అన్నారు. వరంగల్‌లోని బల్దియా కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షలు శుక్రవారం ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన దీక్షలను ప్రారంభి మాట్లాడారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇసంపల్లి రాజు, జన్ను మల్లన్న, జన్ను అనంద్, జన్ను మాణిక్యం, హనుమకొండ చేరాలు, రాజేశ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి

కరీమాబాద్, మార్చి 14: చికిత్స పొందుతూ చిన్నారి మరణించింది. పోలీసుల కథనం ప్రకారం.. కరీమాబాద్ తోట్లవాడకు చెందిన శీలం అద్విత(5) ఈ నెల 7న ఇంటి సమీపంలోని గుడికి వెళ్లింది. ప్రమాదవశాత్తు బాలికకు దీపం అంటుకుంది. దీంతో కుటుంబ సభ్యులు పాపను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించింది.

బైక్ పైనుంచి పడి ఒకరికి తీవ్ర గాయాలు

నెక్కొండ, మార్చి 14: మండలకేంద్రంలోని ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో బైక్‌పై వెళ్తున్న కార్తీక్ అనే యువకుడు అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని అంబులెన్స్ సిబ్బంది ఉపేందర్, రమేశ్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నర్సంపేట, మార్చి 14: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని ముత్తోజిపేటకు చెందిన కాకి స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి భార్య కోమల, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేచారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కాకి అనిల్, ఉపాధ్యక్షుడు జన్ను రాజు, ప్రధాన కార్యదర్శి కాకి సతీశ్, కోశాధికారి బర్ల ప్రశాంత్, సహాయ కార్యదర్శి కాటిపాకల రవికుమార్, సభ్యులు పుట్ట స్వామి, కాకి రాములు, కాకి జంపయ్య, కోడూరి రమేశ్, జన్ను స్వామి, కుమ్మరి స్వామి, దూడెల నవీన్, లక్ష్మణ్, రఘు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రతన్‌సింగ్

'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'

నర్సంపేట, మార్చి 14: వినియోగదారుల చట్టంపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ రతన్‌సింగ్ కోరారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. భారత వినియోగదారుల చట్టంలోని అంశాలు, హక్కులు తెలుసుకొని జాగ్రత్త వహించాలన్నారు. వినియోగదారుడు ప్రతి వస్తువును నిశితంగా పరిశీలించి కొనాలని, వాటి నాణ్యతలో లోపాలుంటే వెంటనే సమాచార కమిషనర్, పౌరసరఫరాల శాఖకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో వినియోగదారుల మండలి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్‌గౌడ్, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు బెజ్జెంకి ప్రభాకర్, జావేద్, ప్రకాశ్, ప్రశాంత్, కుమార్, రియాజ్, రాజేశ్, రవీందర్ పాల్గొన్నారు.